క్లుప్తంగా

ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డికి నగదు రివార్డు


రివార్డు అందుకుంటున్న ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి

మణుగూరు టౌన్: మణుగూరు ఎక్సైజ్ సీఐ ఆర్.రాజిరెడ్డి ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ చేతు లమీదుగా సోమవారం నగదు రివార్డును హైదరాబాద్‌లో అందుకున్నారు. 2024లో ఖమ్మం–2 స్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో గంజాయి రవాణాను అడ్డుకోవడానికి కృషి చేసినందుకు రివార్డు అందజేసి అభినందించి నట్లు ఆయన తెలిపారు. కాగా మణుగూరులో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గంజాయి కట్టడికి కృషి చేస్తూ నాలుగు నెలల్లో ఎన్‌ఫోర్స్ మెంట్‌తో సంయుక్తంగా భారీగా గంజాయి, నాటుసారాని స్వాధీనం చేసుకోవడంలో కీల కంగా వ్యవహరిస్తున్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

దమ్మపేట: మండలంలోని గండుగులపల్లి నివాసంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమ వారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించగా, ప్రజల సం క్షేమం, అభివృద్ధికి తన సహకారం ఉంటుం దని మంత్రి భరోసా ఇచ్చారు.

పరామర్శ..


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జారె

ములకలపల్లి: మండలకేంద్రంలోని కాంగ్రెస్ నాయకుడు గాడి తిరుపతిరెడ్డి తండ్రి పుల్లారెడ్డి ఇటీవల మృతి చెందగా సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్య క్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, శనగపాటి రవి, వల్లెపు మహేశ్ తదితరులు ఉన్నారు.

ఫిజియోథెరపి శిబిరం


ఫిజియోథెరపి చేస్తున్న కుమారి

అశ్వారావుపేటరూరల్: స్థానిక భవిత భవనం లో సోమవారం దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపి శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు కే.కుమారి ఆధ్వర్యంలో ఫిజియోథెరపి ద్వారా సేవలం దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ... క్రమంగా తప్పకుండా చిన్నారులకు ఫిజియోథెరపి చేయించాలని, తద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీ రామారావు, రమణ పాల్గొన్నారు.

బట్టీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ములకలపల్లి: ఏజెన్సీలో ఇటుకబట్టీలు నిర్వహి స్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం తహ సీల్దార్ గుడ్ల పుల్లారావుకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సంఘం మండల కన్వీనర్ నిమ్మల మధు మాట్లాడుతూ.. ఎలాం టి అనుమతులు లేకుండా, నిబంధనలు బేఖాతరు చేస్తూ ఇష్టారీతిన ఇటుకబట్టీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. గడ్డం వెంకటేశ్వర్లు, కీసరి వీరభద్రం, మడకం రమేశ్, కోండ్రు రాజులు, రాము తదితరులు పాల్గొన్నారు.

'ప్రాజెక్టుల పూర్తిలో ప్రభుత్వం విఫలం'

మణుగూరు రూరల్: నిర్మాణంలో ఉన్న అభివృ ద్ధి పనులు, ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పేర్కొ న్నారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం గత ప్రభుత్వ హయాంలో 12కి.మీ. మేర పూర్తి చేసిన తమ ప్రభుత్వంపై ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు నింద లు వేయడం గర్హనీయమన్నారు. ఇకనైనా అన వసర ఆరోపణలు మానుకుని ప్రజల సంక్షేమా నికి పాటుపడాలని ఆయన ఓ ప్రకటనలో సూచించారు.

ఊరంతా ఏకమై..



- పూర్తయిన రామాలయ నిర్మాణం
- వెల్లువెత్తిన విరాళాలు

నేటి నుంచి ప్రతిష్ఠ మహోత్సవాలు


మొండికుంటలో నిర్మించిన రామాలయం (ఇన్‌సెట్) విద్యుత్ వెలుగుల్లో ఆలయం

అశ్వాపురం: గ్రామం ఏర్పడి 60 ఏళ్లయినా అక్కడ ఆలయం లేదు. దీంతో స్థానికులు ఏ వేడుక జరిగినా, పండుగలు వచ్చినా దైవ దర్శనానికి మరో గ్రామానికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఆ ఊరివాళ్లం తా ఏకమై తమ గ్రామంలోనే ఆలయం నిర్మిం చాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా 2023 మే 3న రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానికులు తమ శక్తి కొద్దీ విరాళాలు ఇచ్చారు. అయితే పనులు కొంతమేర చేపట్టాక నిధుల సమస్య ఏర్పడింది. ఈ విషయం తెలుసు కున్న గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు స్పందిం చారు. లక్షల రూపాయల విరాళాలు అందజేశారు. వెంటనే పనులు తిరిగి ఊపందుకున్నాయి. ఎట్టకే లకు రూ.1.50 కోట్లతో గ్రామం నడిబొడ్డున రామా లయంతో పాటు అంతర్భాగంలో ఆంజనేయస్వా మి, శివాలయం, విఘ్నేశ్వరస్వామి ఉపాలయాలు, ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం నిర్మిం చారు. మంగళవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ నెల 9న విగ్రహ ప్రతిష్ఠ చేపట్టనున్నామని చెప్పారు.

ప్రతీ ఇంటా భక్తిభావం..

ఈనెల 4 నుంచి వారం రోజుల పాటు గ్రామంలో జై శ్రీరామ్ నినాదం మార్మోగనుంది. ప్రతీ ఇంటా భక్తి భావం నెలకొననుంది. ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో వివిధ కమిటీలు వేసి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు యాగశాలల్లో 15 హోమ గుండాలు ఏర్పాటు చేసి 25 మంది రుత్విక్కులచే హోమం, పూజా కార్య క్రమాలు చేపట్టనున్నారు. వేడుకల నేపథ్యంలో గ్రామంలోని ప్రతీ ఇంటా బంధువుల సందడి నెలకొంది.

ఎన్‌ఆర్‌ఐలు, స్థానికుల భారీ విరాళం..

ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ ఆర్‌ఐలు, స్థానికులు భారీగా విరాళాలు అంద జేశారు. ఈ మేరకు కందిమళ్ల సత్యనారాయ ణరెడ్డి రూ.25 లక్షలు, జాలె సుధాకర్‌రెడ్డి రూ. 10 లక్షలు, గంగిరెడ్డి శ్రీలత రాజమోహన్‌రెడ్డి రూ. 11.25 లక్షలు, ముద్దం లచ్చిరెడ్డి దంపతు లు రూ.10 లక్షలు, తిప్పరెడ్డి సీతారాంరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి రూ.5 లక్షలు, మర్రి మల్లా రెడ్డి రూ. 5 లక్షలతో పాటు స్థానికులు విరాళాలు అందజేశారు.

'పెద్దాయనా.. బాగున్నావా..'


బక్కులుతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ములకలపల్లి: 'పెద్దాయనా.. బాగున్నావా' అంటూ మాజీ ఎంపీపీ సడియం బక్కులును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయంగా పలకరిం చారు. సోమవారం కమలాపురం సీతారామ ప్రాజె క్టుకు వెళ్తూ మార్గమధ్యలో సత్యంపేటలోని బక్కుల ఇంటి వద్ద మంత్రి కొద్దిసేపు ఆగారు. ఆరోగ్య వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఎనభై ఏళ్ల వయసు లోనూ వ్యవసాయ పనులు చేస్తుండంపట్ల మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామానికి డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని బక్కుల కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. డీసీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేజ, కల్యా ణ్, సురభి రాజేశ్, ఎలకం వెంకటేశ్ ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనపై అభినందనలు


జీఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మణుగూరు టౌన్: సింగరేణి యాజమాన్యం సమీప ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు సీఎస్‌ఆర్ నిధుల తో మౌలిక వసతులు అందించడంపై ధన్య వాదాలు తెలుపుతూ ఎంఈఓ ఆధ్వర్యంలో సోమ వారం ఏరియా జీఎం, ఏజీఎం(సివిల్)లను సన్మా నించారు. ఈ సందర్భంగా ఎంఈఓ స్వర్ణజ్యోతి మాట్లాడుతూ... రూ.42 లక్షలతో కుర్చీలు, బెం చీలు, డెస్కులు, బీరువాలు మూడు విడుతలుగా తమ అభ్యర్థన మేరకు అందించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సాయం అందజే స్తున్న సింగరేణి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపి ఏరియా జీఎం దుర్గం రాంచందర్, ఏజీఎం (సివిల్) వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ కార్య క్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయు లు కోటేశ్వరరావు, భద్రు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


పతకాలతో విద్యార్థులు

బూర్గంపాడు: రాష్ట్ర స్థాయి 7వ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సారపాక విద్యార్థులు ప్రతిభ చూపిం చి పతకాలు సాధించారు. ఆదివారం మేడారంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో వివిధ కేటగిరిల్లో సారపాకకు చెందిన తేజశ్రీ, లీకాషామా, కీర్తన, అక్షయ, అక్షర, త్రిష, శాన్విక, పూజిత, సహస్ర, సతీష్, సిద్ధు, సమీర్, చక్రి, ప్రవీణ్, ధార్మిక్, రుత్విక్, రుషాన్, సనత్‌నాథ్, చరీత్, సాత్విక్, బైదీప్, అయాన్ పతకాలు సాధిం చారు. మొత్తం 600 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో సారపాక విద్యార్థులు వివిధ విభాగాల లో సత్తా చాటి పతకాలు సాధించారు. వీరికి రాష్ట్ర మంత్రి సీతక్క, టీజీ పోలీస్ కరాటే కోచ్ పాయం సురేష్‌లు బహుమతులు, మెడల్స్ అందించి కోచ్ కిరణ్‌ను అభినందించారు.

పొదెంకు మంత్రి పదవి ఇవ్వాలి


మాట్లాడుతున్న రవికుమార్

భద్రాచలం: భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీర య్యకు ఎమ్మెల్సీ, మంత్రి పదవిని ఇచ్చి తగు రీతిగా గౌరవించాలని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరాల రవికుమార్ అన్నారు. సోమవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు మనోధైర్యం ను పార్టీ పెద్దలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తమ్మళ్ల వెంకటేశ్వర్లు, శీలం రామ్మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చింతిరాల సుధీర్, యడారి ప్రదీప్, వాసిరెడ్డి సాంబశివరావు, వరుణ్, శ్యామ్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర కల్యాణం


కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు


కల్యాణం అనంతరం దర్శనమిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి

మణుగూరు రూరల్: మండలంలోని పీవీకాలనీలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న స్వామి వారి దశమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారికి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు దామోదరచార్యుల వేదమంత్రోచ్చరణల నడుమ వైభవంగా నిర్వహించారు. సింగరేణి జీఎం దుర్గం రామచందర్–సుమతి, పీకేఓసీ పీఓ టి.లక్ష్మీపతి, ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ శేషగిరిరావు దంప తులు పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసా దాలను స్వీకరించారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..


మాట్లాడుతున్న అర్చకసంఘం సభ్యులు

దుమ్ముగూడెం: రోడ్డు ప్రమాదంలో మృతి చెం దిన లక్ష్మీనగరం గ్రామంలోని మండలం శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాల ఆచార్యులు కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర, జిల్లా అర్చక సం ఘం సభ్యులు అన్నారు. ఈ మేరకు సోమ వారం రాజగోపాల్‌చార్యులు అంతిమయాత్ర లో పాల్గొని మృతదేహానికి నివాళులర్పిం చారు. దూప, దీప నైవేద్య సంఘం సంఘం తరుపున రూ.10 వేలు, అర్చకులు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్న వఝల ప్రసాద శర్మ, కోశా ధికారి ప్రసాదశాస్త్రి, పురాణం కిరణ్ కుమార్, సుమన్ శర్మ, ఆంజనేయ కుమార్ శర్మ, సం తోష్, సురేష్ కుమార్, పెనుమర్తి సత్య నారాయణ, దొడ్ల రాఘవ శర్మ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

దుమ్ముగూడెం : మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసు కున్న సంఘటనపై సోమవారం కేసు నమోద యింది. పోలీసుల కథనం ప్రకారం.. చెరుప ల్లికి చెందిన కొనబోయిన వెంకటేశ్వర్లు(40) నిత్యం మద్యం తాగుతూ తరచూ ఇతరులతో గొడవలు పడుతున్నాడు. ఈ నెల 2న గ్రామం లో ఓ వివాహ కార్యక్రమానికి కుటుంబసమే తంగా హాజరై సాయంత్రం ఇంటికి వచ్చారు. ఈ క్రమంలో మద్యం తాగొద్దని భార్య చెప్పి నందుకు మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడు. వాంతులు చేసుకుంటుండగా గమ నించిన కుటుంబ సభ్యులు భద్రాచలం ఆస్ప త్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్ప టికే మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య భద్రమ్మ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వెంక టప్పయ్య కేసు నమోదు చేశారు.

ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తా..


వీరయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భద్రాచలం: ఉద్యోగస్తులకు ఎల్లవేళలా అండగా ఉం టానని, ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్తా నని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించటానికి ఉద్యోగస్తుల తరుపున కృషి చేయాలని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వీరయ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయన క్యాంప్ కార్యా లయం వద్ద ఉద్యోగస్తులు కలిసి సమస్యలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అనుబంధం 327 యూనియన్ జిల్లా, డివిజన్ బాధ్యులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు


బహుమతి అందజేస్తున్న ఏఎస్పీ విక్రాంత్‌కుమార్

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో అద్భు తమైన క్రీడాకారులు ఉన్నారని, వాలీబాల్ పోటీ లకు 68 టీమ్‌లు పాల్గొనడమే దీనికి రుజువని ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమ వారం ములకపాడు వైద్యశాల క్రీడా మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ పోటీలను తిలకించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ మేరకు ప్రథమ బహుమతి పాతమారేడుబాక, ద్వితీయ, తృతీయ, చతుర్థి బహుమతులను అంజుబాక, చెరుపల్లి, కాశీనగరం టీమ్‌లు సాధించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీయడానికి నిర్వహించిన ఈ పోటీ లు విజయవంతం అయ్యాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, మందు తాగి వాహనాలను నడిపి ప్రాణాలు తీసు కోవద్దన్నారు. మండలంలో నిరుద్యోగ యువతకు అవసరమైన ట్రెనింగ్ క్యాంపులు నిర్వహించడానికి ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్, ఎస్సై వెంకటప్పయ్య, పోటు గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు పసిడి వర్ణం.. నేడు హరితం..

ఈ చిత్రాల్లో కనిపిస్తున్న వృక్షం శాస్త్రీయ నామం టెర్మినాలియా మాం టలీ కాగా వాడుకలో మడగాస్కర్ బాదం చెట్టు అంటారు. పదిహేను మీటర్ల వరకు ఎత్తు పెరిగే ఈ చెట్టు కాలం మారితే రంగులు మారుతుంది. ఈ మేరకు ఈ చెట్టు ఆకులు కొద్ది రోజుల క్రితం బంగారం వర్ణంలో ఉం డగా, తాజాగా ఆకుపచ్చ రంగులోకి మారి చూపరులను ఆకట్టుకుంటుంది. సదరు చెట్టు మండలంలోని నారం వారిగూడెం కాలనీ వద్ద జాతీయ రహ దారి పక్కనే ఉన్న ఓ నర్సరీ ఎదుట వద్ద ఉండగా అటు చూపరులను ఆక ట్టుకుంటుండగా 'సాక్షి' క్లిక్ మనిపిం చింది. – అశ్వారావుపేటరూరల్


బంగారు రంగులో..


ఆకుపచ్చ రంగులో..

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


కారును తనిఖీ చేస్తున్న ఎస్సై రాజేందర్, సిబ్బంది

కరకగూడెం: వాహనదారులు నిబంధనల మేరకు ప్రయాణాలు కొనసాగించాలని, అతిక్రమిస్తే చర్య లు తప్పవని ఎస్సై రాజేందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సం దర్భంగా వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఎవ్వరూ నిబంధనలు అతిక్రమించి వాహనాలను నడపొద్దన్నారు. సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలని, అనంతరం ఈచలాన్ ద్వార పలువురు వాహనదారులకు చలాన్ విధించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలకు ముందే చేరుకోవాలి


మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

చండ్రుగొండ: పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమ యానికి ముందే చేరుకోవాలని జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ.. పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసినట్లు, కేంద్రం పరిసర ప్రాంతాలకు ఎవరూ రావద్దన్నారు. చండ్రుగొండతోపాటు అన్నపురెడ్డిప ల్లి మండలానికి చెందిన విద్యార్థులు ఇక్కడి కేంద్రం లోనే పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. ప్రధాన సెంటర్‌లోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయా లని ఆదేశించారు. సీఐ వెంట ఎస్సై శివరామకృష్ణ పాల్గొన్నారు.

అంతా సిద్ధం..

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు
- నియోజకవర్గంలో ఐదు కేంద్రాల్లో ఏర్పాట్లు
- హాజరుకానున్న 3,272 మంది విద్యార్థులు


అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

మండలం	ప్రథమ సంవత్సరం	ద్వితీయ సంవత్సరం
అశ్వారావుపేట	870	808
దమ్మపేట	331	315
ములకలపల్లి	228	238
చండ్రుగొండ	40	42
అన్నపురెడ్డిపల్లి	228	172
మొత్తం	1,697	1,575

అశ్వారావుపేటరూరల్: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ వార్షిక పరీక్షలకు అంతా సిద్ధం అయ్యింది. బుధవారం నుంచి ఈనెల 25 వరకు జరిగే పరీక్ష లకు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు. ఈ కేంద్రా ల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గం టల వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో నియో జకవర్గంలోని పరీక్షా కేంద్రాలు, పరీక్షలు రాసే విద్యార్థుల వివరాలు..

అశ్వారావుపేట మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు, ములకలపల్లి, చండ్రుగొండ మండ లాల్లో ఒకొక్క పరీక్షా కేంద్రం చొప్పున నియోజక వర్గంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం మొత్తం కలిపి 3,272 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరు కానున్నారు. అశ్వారావుపే టలోని మూడు పరీక్షా కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ మైనార్టీ గురుకుల, వీకేడీ వీఎస్ రాజు, దమ్మపేటలోని గిరిజన సంక్షేమ బాలుర, అంకంపాలెం గిరిజన సంక్షేమ బాలికల , సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల విద్యార్థులు హాజరు కానున్నారు. అదే విధంగా చండ్రుగొండ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన విద్యార్థులు, ములకలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేం ద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్, కస్తూర్బా గాం ధీ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలకు చెందిన విద్యార్థులకు కేటాయించారు.

ముందే చేరుకోవాల్సిందే..

కేంద్రాల్లో పరీక్షా నిర్దేశిత సమయానికి నిమిషం ఆలస్యంగా హాజరైనా అనుమతించని నిబంధన అమలు చేయనున్నారు. ఈ నిబంధనతో ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రుల్లో ఆందోళన నెల కొంది. ప్రతీ విద్యార్థి తనకు కేటాయించిన పరీక్షా కేంద్రంలోకి గంట ముందు నుంచే అనుమతిస్తారు. ఈ మేరకు విద్యార్థులకు జాగ్రత్త పడాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.